

2 లో

## పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

-అనర్హులకు కేటాయిస్తే కఠిన చర్యలు తప్పవు

-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 23, మే 2025 పేజీలు: 04


## ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్‌కు స్థల పరిశీలన

కళాశాల

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**త్వరలోనే టెండర్ ప్రక్రియ చేపట్టనున్నట్లు స్పష్టం**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రెండు వందల కోట్ల రూపాయలతో వనపర్తి నియోజకవర్గంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి స్థల పరిశీలన చేశారు.

మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 200కోట్ల రూపాయలతో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ



క్రమంలో సంబంధిత అధికారులతో స్థల పరిశీలన చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పీర్లగుట్ట, నాగవరం శివారులోని ప్రభుత్వ స్థలాన్ని, అదేవిధంగా మెడికల్

వ క్క న గ ల

స్థలాన్ని వారు పరిశీలించారు.

త్వరలోనే ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ చేపడతామని గణపతి రెడ్డి తెలిపారు.

కార్యక్రమంలో అధికారులు SE షఫీ మియా, EE రామచంద్ర, DE వెంకట్ రెడ్డి, %ణజుజు% ప్రతాప్,AE లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే విలువలు పెరుగుతాయి



**చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం**

**ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్**

**ఫోకస్ న్యూస్ ( సంగారెడ్డి జిల్లా) మే 22**

ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరికి విద్యుత్ తోనే విలువలు పెరుగుతాయని ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ అన్నారు. గురువారం నాడు చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్ ఆధ్వర్యంలో డిగ్రీ. ఇంటర్ ఫస్టియర్. పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన22 మంది పద్మశాలి విద్యార్థులకు సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమం కు చింత సాయినాథ్. మాజీ వైస్ చైర్మన్ చింత గోపాలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను సన్మాన సత్కారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుత తరుణంలో విద్యుత్ తోనే విలువలు పెరుగు తాయని. చదువుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత స్థాయి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన చేనేత సహకార సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్ధన్. మాజీ అధ్యక్షులు అంబటి విశ్వనాథం. ఆర్కేచంద్రమౌళి. సిల్వర్ రవి కుమార్. అడ్డగట్టు మనోహర్. కోట రవీందర్. కొంగరి ప్రభు. గోనే శంకర్. అంబయ్య. చింత జనార్ధన్. తదితర పద్మశాలీలు చేనేత సహకార సంఘం సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు.

## పద్మా రెడ్డి దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు.. బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**నేటి ఫోకస్ న్యూస్,నాచారం:**

ఇటీవల మరణించిన బిజెపి సీనియర్ నాయకులు అంపాల పద్మా రెడ్డి దశదినకర్మ కార్యక్రమం మల్లాపూర్ ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. పద్మా రెడ్డి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. వారి సేవలు స్మరించుకుంటూ పద్మా రెడ్డి మానవీయ విలువలు కలిగిన ప్రజా నాయకుడని వారు ప్రశంసించారు. బిజెపి నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, గోపాల్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పక్కాగా అమలు చేయాలి

**-అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అందులో కేటగిరి వైజ్ గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన



అధికారులకు వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం 6600 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

**-అనర్హులకు కేటాయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కిందిస్తాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అర్హత కలిగిన వారికి మాత్రమే ఇల్లు మంజూరుకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు కాకుండా ప్లాట్ వద్ద దిగిన ఫొటోలు ఉండటంతో అనుమానం వచ్చిన కలెక్టర్ ఇల్లవద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఉన్న ఇల్లు శిథిలావస్తలో ఉండటంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు.



అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శేరుపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పక్కా గృహంలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన పంచాయతీ సెక్రెటరికీ షోకాజ్ నోటీసులు జారి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను ఆదేశించారు. కిందిస్తాయి ఉద్యోగి చేసిన సిఫారసును పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ డిఈఈ విటోభా, తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవి నారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# అంజన్న ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు వేర్వేరు అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వనపర్తి పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు (హనుమాన్ మాలదారుడు) రాహుల్ గాంధీ పిలుపుమేరకు వారు పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో భక్తులు ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులకు శాలువా కప్పి ఆశీస్సులు అందజేశారు. ఆ తర్వాత వారు ఆలయంలోని హనుమాన్ మాల ధారణ పొందిన భక్తులతో కలిసి కాసేపు కూర్చొని ముచ్చటించారు. అనంతరం బీచుపల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, సత్యమ్మ శరవంద, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాసరెడ్డి, నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, చుక్క రాజు, దేవన్న నాయుడు, మార్కెట్ డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

**-రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన



"జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆత్మకూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, తిరుపతయ్య, శ్రీనివాస్, రాజు, నాగన్న, శశికుమార్, యుగంధర్ పాల్గొన్నారు.